www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను


ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -183 శనివారం14 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## వడ్డీ రేట్ల తగ్గింపుపై తొందరపడటం లేదు



వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

ద్రవ్యోల్బణం తగ్గుతుండంతో వడ్డీ రేట్లు తగ్గిస్తుందనే అంచనాలు

వడ్డీ రేట్ల తగ్గింపుపై తాము తొందరపడటం లేదన్న శక్తికాంతదాస్

ఇతర కేంద్ర బ్యాంకులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచన

2లో.

## నోటీసులు ఇవ్వకుండానే చర్యలా ?

### 'హైడ్రా' తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి !

హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:

చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా చట్టబద్ధతను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైడ్రాకు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ లక్ష్మి అనే మహిళ పిటిషన్ వేసింది. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నా కూల్చి వేశారని తెలిపారు. ఈక్రమంలో స్పష్టమైన ఉత్తర్వులు చూపించినా.. న్యాయస్థానం ఆదేశాలు ఉన్నా.. అవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా దూకుడు ప్రదర్శిస్తూ,



కూల్చివేతలకు పాల్పడుతున్న హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారా? అంటూ హైడ్రాను ప్రశ్నించింది. జీవో 99పై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను కోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

## హద్దు మీరితే కఠిన చర్యలే



- ట్రై సిటీస్ సీపీలతో డీజీపీ జితేందర్ భేటీ
- కఠినంగానే వ్యవహరించాలని ఆదేశాలు
- శాంతి భద్రతలకు విఘాతం రానివ్వొద్దు
- ఎవరైనా యత్నిస్తే చూస్తూ ఊరుకోం
- తెలంగాణ ప్రతిష్ట, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలి
- పోలీసు కమిషనర్లకు సూచించిన డీజీపీ

డిజిపి జితేందర్



హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తే ఏమాత్రం సహించబోమని డీజీపీ జితేందర్ హెచ్చరించారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నించొద్దని హెచ్చరించారు. కాగా, లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని డీజీపీ సిటీ పోలీస్ కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మిగతాది 2లో...

శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

ప్రభుత్వాన్ని అస్థిర పరచే కుట్రలో బిఆర్ఎస్

శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిదే

డిజిపికి సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

## నష్టపోయాం ఆదుకోండి

వరద నష్టం అంచనాపై కేంద్ర బృందంతో రేవంత్ రెడ్డి భేటీ

వరదల నివారణకు శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచన




హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:

తెలంగాణలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రనష్టం సంభవించింది. ఈ క్రమంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రబృందం ఏపీ, తెలంగాణలలో పర్యటించింది. కేంద్రబృందం సభ్యులు సచివాలయంలో తెలంగాణ సీఎంతో భేటీ అయ్యారు.తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలన్నారు.తెలంగాణలో వరద వల్ల జరిగిన నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందం దృష్టికి తీసుకువెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయానికి నిధులు అందించాలని కోరారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పడుతుందన్నారు.

## జైలు నుంచి కేజ్రీవాల్ విడుదల..

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్



2లో.



## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు

ప్రజాపాలనలో ప్రతిపక్షాలపై దాడులు దారుణం

ఎమర్జెన్సీ రోజులను అమలవుతున్నాయన్న కెటిఆర్





హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు.

మిగతాది 2లో...

## తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

## 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లు



2లో.

# హద్దు మీరితే కఠిన చర్యలే

**(మొదటి పేజి తరువాయి)**
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో ఎలాంటి ఆందోళనలకు అవకాశం లేదని తేల్చి చెప్పారు. ముఖ్యంగా విద్వేషాలను రెచ్చగొట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ తెలిపారు. చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు సహకరించాలని, తెలంగాణ పోలీసుల ప్రతిష్టను, హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడాలని డీజీపీ కోరారు. ఎట్టి పరిస్థితుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపిని ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . రాజకీయ కుట్రలను ఏమాత్రం సహించేది లేదని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. ముఖ్యంగా రెచ్చగొట్టి గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కోల్పోయామనే
అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు.
కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు.
ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీసులు షాక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

# 17న నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

### -ముగింపు దశకు చేరుకున్న గణేష్ ఉత్సవాలు -25వేలమంది పోలీసులతో నిమజ్జన బందోబస్తు
### -1.30 గంటలకల్లా ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం -అధికారులతో సమీక్షించిన సిపి సివి ఆనంద్





హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:
నగరంలో గణెశిశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం 1.30 గంటల్లోపు నిమజ్జనం చేసేలా నిర్వాహకులతో చర్చించామని.. దానికి వాళ్లు అంగీకరించారని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని రకాల విగ్రహాలు కలిపి సుమారు లక్ష వరకు ఉండొచ్చన్నారు. 17న వేల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కానున్నాయన్నారు. తిలకించేందుకు పెద్ద ఎత్తున నగరవాసులు హుస్సేన్‌సాగర్ పరిసరాలకు వస్తారని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ వివరించారు. ఇకపోతే గణెళిష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయాక విగ్రహాలు నిమజ్జనాలు జరుగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణెళిష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... గణెళిష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గణెళిష్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణెళిష్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 17న వేల సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనం అవుతాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. గణెళిష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీసులు శుక్రవారం కీలక నిబంధనలు ప్రకటించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన ముందస్తు నియమాలను వెల్లడించారు. గణెళిష్ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను తీసుకెళ్లడానికి అవసరమైన వాహనాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున సౌత్ జోన్ పరిధుల నుంచి విగ్రహాలను తీసుకెళ్లేవారు ముందుగానే బయలుదేరాలని, వాహనానికి ఏసీపీ కేటాయించిన నంబర్‌ను ప్రదర్శించాలని తెలిపారు. ఇకపోతే ఒక గణెళిష్ విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి ఉంటుంది. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను అమర్చకూడదు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు. రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకులను ఉపయోగించకూడదు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తుమందులు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు.
రోడ్డుపై వాహనం వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌ను ప్రభావితం చేయకూడదు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకూడదు విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం ఇతర వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా మార్గంలో ఆపకూడదు. అప్పటి పరిస్థితులను బట్టి పోలీసు అధికారులు ఇచ్చే ఆదేశాల మేరకు
వాహనాల కదలికలు ఆధారపడి ఉంటాయి. ఊరేగింపులో ఎవరూ కర్రలు/కత్తులు, కాల్పులు ఆయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు. జెండాలు లేదా అలంకారాల కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల కంటే ఎక్కువ పొడవు ఉండకూడదు. వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్‌లను బాటసారులపై వేయకూడదు. ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు/రెచ్చగొట్టే ప్రసంగాలు/నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించకూడదు. జనాలలో ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే ఇతర రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదు.
ఊరేగింపు సమయంలో బాణాసంచా ఉపయోగించకూడదు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# వడ్డీ రేట్ల తగ్గింపుపై తొందరపడటం లేదు

### వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీ రేట్లను తగ్గిస్తుందా? అంటే, అందుకు తొందరపడం లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండటంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కూడా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాల ఉన్నాయి. దీంతో భారత్ కూడా వడ్డీ రేట్లను తగ్గించవచ్చుననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో... సింగపూర్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరమ్ 2024'లో పాల్గొన్న శక్తికాంతదాస్ మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ వడ్డీ రేట్లను తగ్గించేందుకు తాము తొందరపడటం లేదన్నారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న తమ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అయితే తమ లక్ష్యం 4 శాతంగా ఉందన్నారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాలలోనూ దీనిపై చర్చించామన్నారు. ద్రవ్యోల్బణం అంశంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అన్నారు. కరోనా తర్వాత భారత ఆర్థిక



వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయటపడి వేగంగా పుంజుకుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతం జీడీపీ వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంతదాస్ ఆందోళన వ్యక్తం చేశారు.

# 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,: తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ – హైదరాబాద్, దుర్గ్ – విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ది చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

# జైలు నుంచి కేజ్రీవాల్ విడుదల..

ఢిల్లీసెప్టెంబర్ 13( జర్నలిస్ట్ జర్నీ న్యూస్ )
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ లభించిన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ భూన్యా ఇద్దరూ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేశారు. సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ఈ బెయిల్ మంజూరు చేసింది. దీనికి ముందు, ఈడీకి సంబంధించిన కేసులో కేజ్రీవాల్ సుప్రీంకోర్టు నుండి బెయిల్ కూడా పొందారు. తాజాగా..



శుక్రవారం సాయంత్రం కేజ్రీవాల్ జైలు నుంచి విడుదల అయ్యారు. ఆయనకు స్వాగతం పలికేందుకు ఆప్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. అంతేకాదు.. కేజ్రీవాల్‌కు జైలు ఎదుట పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్వాగతం పలికారు. అయితే ఈ ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్ మార్చి 21న అరెస్టు కాగా, జూన్ 26న తిహార్ జైలు నుంచి సీబీఐ అరెస్ట్ చేసింది. దాదాపు ఐదున్నర నెలల పాటు కేజ్రీవాల్ తిహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు

**(మొదటి పేజి తరువాయి)**
బీఆర్ఎస్ సమావేశం పెట్టుకుంటే ముఖ్యమంత్రికి వెన్నులో వణుకెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల్ని గృహనిర్భంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేటీఆర్ చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం జులుం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు.
అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రశ్నిస్తే చాలు ప్రజాప్రతినిధులపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు దిగే సంస్కృతిని తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తిస్తామంటే బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని.. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పోర్ట్ బ్లెయిర్ ఇక శ్రీవిజయపురం

### పేరు మారుస్తూ కేంద్రం నిర్ణయం
### ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిలీ సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:
అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. ఇకపై దానిని శ్రీ విజయపురంగా వ్యవహరించాలని నిర్ణయించింది. వలసవాద ఆనవాళ్ల నుంచి బయటపడేందుకు ఈ పేరును మార్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.




వలసవాద గుర్తుల నుంచి దేశానికి విముక్తి కల్పించాలన్న ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయపురంగా మార్చాలని నిర్ణయించాం. మునుపటి పేరు వలసవాద వారసత్వాన్ని సూచిస్తోంది. శ్రీ విజయపురం అనేది భారత స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయానికి ప్రతీక. నాటి పోరాటంలో అండమాన్ నికోబార్ పాత్ర ఎంతో ప్రత్యేకంఅని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. చరిత్రతో పాటు స్వాతంత్ర్య పోరాటంలోనూ అండమాన్ నికోబార్ దీవులది కీలక పాత్ర అని అమిత్ షా పేర్కొన్నారు. చోళ సామ్రాజ్యంలో నౌకదళ స్థావరంగా ఉన్న ఈ భూభాగం.. ప్రస్తుతం మన దేశ వ్యూహాత్మక, అభివృద్ధి ఆశయాలకు కీలక కేంద్రంగా పని చేస్తోందన్నారు. మన జాతీయ పతాకాన్ని మొట్టమొదటిసారిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇక్కడే ఎగరవేశారని గుర్తుచేశారు. వీర్ సావర్కర్‌తో పాటు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులను బంధించిన సెల్యూలర్ జైలు కూడా ఇక్కడే ఉందన్నారు.

# ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు : సీఎం రేవంత్


హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రజావినికిడి,:
హైదరాబాద్ మహానగరంలో పెరిగిపోయిన ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. హైదరాబాద్ నగర పరిధిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాన్స్‌జెండర్‌లను వాలంటీర్లుగా నియమించాలని ఆయన అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగర పోలీసులోని ట్రాఫిక్ పోలీస్ విభాగంతో పాటు హోంగార్డులు ప్రస్తుతం నగరంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారు. హోంగార్డ్స్ తరహాలోనే ట్రాన్స్‌జెండర్లకు ఈ విధులు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి నెలా వారికి కొంత స్టైఫండ్ ఇవ్వాలని, దీంతో వారికి కొంతమేరకు ఉపాధి కల్పించినట్లవుతుందని అభిప్రాయపడ్డారు. అందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్స్‌జెండర్ల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. వారం, పది రోజుల పాటు వారికి అవసరమైన ప్రత్యేక శిక్షణను కూడా అందించాలని చెప్పారు. విధుల్లో ఉండే ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక యూనిఫామ్ కూడా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు.

# వంద ఏండ్ల క్రితమే వినాయక పూజలు ప్రారంభం..



ప్రజావినికిడి, (వనస్థలిపురం):
వంద ఏండ్ల క్రితమే బాలగంగాధర్ తిలక్ హిందువుల ఐక్యత గురించి నాడు వినాయక నవరాత్రులను నిర్వహించి ఒక్క తాటిపైకి తీసుకొచ్చిన మహనీయుడని మన్సురాబాద్ కార్పొరేటర్ నరసింహారెడ్డి కొనియాడారు. హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆటోనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని పూజకు ముఖ్య అతిథిగా విచ్చేసి గణపతి పూజను చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆటోనగర్ వాళ్ళు ప్రతినిత్యం ఇక్కడికి వచ్చే ఆటో డ్రైవర్లకు, ఇతరులకు ప్రతిరోజు 5 నుండి 6 వేల మందికి నిత్య అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతో అభినందనీయని కొనియాడారు. నాడు హిందువుల ఐక్యత గురించి బాలగంగాధర్ తిలక్ మరి కొంతమంది నేతలు కలిసి చేసిన కార్యక్రమమే ఈ వినాయక నవరాత్రి కార్యక్రమని గుర్తు చేశారు. భారతదేశంలో కేవలం మన దేశంలోనే వినాయక నవరాత్రులు జరుగుతాయన్నారు. పాకిస్తాన్,బంగ్లాదేశ్ వంటి రాష్ట్రాలలో హిందువుల పై దాడులను చేయడం తీవ్రంగా ఖండించారు. నేడు హిందువుల పూజలకు నిలయమైన మనదేశంలో మన ధర్మాన్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆటోనగర్ అధ్యక్షులు పోకూరి శ్రీనివాస్ బాబు,వైస్ ప్రెసిడెంట్ యాదగిరి రెడ్డి,ఉప్పు వెంకటేష్,అడ్వైజర్స్ శేషు,శంకర్ శ్రీనివాసరావు, రామారావు,గోపికృష్ణ, మోహన్ రెడ్డి,కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చల్ల నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ పర్వేజ్



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): సెప్టెంబర్ 13, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ పర్వేజ్ అతని నివాసంలో నరసింహారెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వారు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన అంబర్ పెట్ కార్పొరేటర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్): ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ ప్రజా వ్యతిరేక అణచివేత ధోరణి పట్ల అంబర్పేట్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులతో కలిసి అంబర్ పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్.నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు పోలీసులు అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజాపాలనను పక్కదారి పట్టిస్తూ పథకాల అమలు అందరూ మరిచిపోయే విధంగా చేయాలన్న ఉద్దేశంతో నిన్న ఎమ్మెల్యే పైన జరిగిన దాడి చాలా హేయనియమని, సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,ఇకనైనా ప్రభుత్వం దాడుల పైన దృష్టి కాకుండా ప్రజాపాలన పైన దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు,మల్లేష్ యాదవ్,జాకీ బాబు, మహేష్ ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, సంతోష్ చారి, మహిళా నాయకులు సునీత,లక్ష్మీ,షాహిన్ బేగం,శారద, హేమలత,అనిత, షాహిన్,భార్గవి,శ్రీదేవి, పావని రేణుక,లక్ష్మి, అన్నపూర్ణ,సునీత, శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అంబర్పేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
సిపిఎం మూసి పరివాహక ప్రాంత బాధితులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబర్పేట మండల కార్యాలయం ముందు ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అంబర్పేట జోన్ కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పేరుతో మూసి పరివాహక ప్రాంత ప్రజానీకాన్ని భయాందోళన గురి చేస్తున్నారని మూసీ నదిని లండన్ తరహా సింగపూర్ తరహా అభివృద్ధి చేసి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షని అన్నారు. ఈ నది పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న పేద ప్రజలందరినీ ఇల్లు తొలగించి సిటీ బయటకి గెంటేసి ఇక్కడ అభివృద్ధి చేయాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా 58 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసుకొని మూసి నదిలో స్వచ్ఛమైన నీటిలో పడవలు షాపింగ్ మాల్స్ పార్కులు అభివృద్ధి చేయాలని చూస్తూ మనలని అభివృద్ధికి దూరంగా గెంటివేసే ప్రయత్నం చేస్తున్నారని,దీన్ని ప్రజలందరూ గమనించి పేద ప్రజానీకాన్ని అభివృద్ధికి దూరంగా ఉంచే కుట్రను బట్టబయలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూసి పరివాహక ప్రాంత ప్రజల ఇండ్లు తొలగించే ప్రతిపాదన విరమించుకోకపోతే భవిష్యత్తులో అనేక పోరాటాలు చేసి ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అంబర్పేట జోన్ కమిటీ సభ్యులు జి. రాములు,షబానా, అఖిల్,వరలక్ష్మి,బస్తీ వాసులు మహేష్, ఉమాదేవి,దుర్గా,శివ, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు...




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సూరారం కాలనీ 60 గజాల వాసులు నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి,కరణ్,రాజు చరీ, రమ్య,గుణశేఖర్,హరి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాపిటల్ విద్యా సంస్థల ఛైర్మన్ కు ఓయూ డాక్టరేట్ ప్రదానం



ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ కు చెందిన క్యాపిటల్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఛైర్మన్ దాయక సత్యనారాయణ కు. ప్రతిస్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు . ఈయన యూజీసీ జె. ఆర్ఎఫ్ లో అర్హత సాధించడం ద్వారా ఉస్మానియా యూ నివర్శిటీలో పీహెచ్ డీ అడ్మిషన్ పొందారు, ఓయూ ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ పర్య వేక్షణలో "చిన్న అలాగే మధ్యతరహ పరిశ్రమలకు ఆర్థిక తోడ్పాటు అందించటంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ యొక్క పనితీరు "అనే అంశంపై సత్యనారాయణ సమర్పించిన పరిశోధ నాత్మక (గంథానికి డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ పీహెచ్ డీ కి ముందు ఉస్మానియా. యూనివర్సిటీ క్యాంపస్ నుండి ఎం.కాం,ఎల్ ఎల్ బీ, ఎల్ ఎల్ ఎమ్, ఎంబిఏ,ఎం.ఫిల్ పూర్తి చేశారు. ఈయన తల్లిదండ్రులు జయలక్ష్మి, కృష్ణయ్య చేనేత,మధ్య తరగతికి చెందిన వ్యవసాయ కుటుంబీకులు. స్వస్థలం నారాయణ పురం (గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా, (ప్రస్తుతం తెలగవరం (గ్రామం,కల్లూరు మండలం,ఖమ్మ జిల్లాలో నివాసం ఉంటున్నారు. మొదటి నుండి తరగతిలో ప్రథమ స్థానంలో వుండే దాయక సత్య నారాయణ. 1వ తరగతి నుండి 5 వ తరగతి వరకు నారాయణ పురం గ్రామంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బి.గంగారంలో చదివారు. ఇంటర్ అలాగే డిగ్రీ సత్తుపల్లి పట్టణంలో పూర్తి చేసినారు,ఇంటర్లో మండల టాపర్ గా నిలిచారు. బీ.కాం.లో జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బంగారు పతకం అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.గంగాధర్,డీన్ డి. చెన్నప్ప,చైర్ పర్సన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ ఎ.ప్యాట్రిక్, ప్రొఫెసర్ నవీన్ రెడ్డి, ప్రొఫెసర్ జె.రవి తదితరులు సత్యనారాయణను అభినందించారు. క్యాపిటల్ విద్యా సంస్థలకు చెందిన పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, మిత్రులు,కుటుంబ సభ్యులు సత్య నారాయణ కు పీహెచ్ డీ పట్టా సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాయక సత్యనారాయణ మాట్లాడుతూ,తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు,సహ విద్యార్థులు,మిత్రులు మరియు తోటి ఉద్యోగులు, అధ్యాపకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ పీహెచ్ డీ పూర్తి చేయడంలో భార్య అలాగే క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ హేమలత ప్రోత్సాహం గొప్పదని కొనియాడారు. డాక్టరేట్ సాధిస్తే నేర్చుకున్న జ్ఞానాన్ని మరింత మంది విద్యార్థులకు పంచొచ్చు. సమాజంలో మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుం ది. అనే ఈయన మాటలు విద్యార్థినీ విద్యార్థులందకీ ఎంతో స్పూర్తి 'దాయకం.. కొందరు సామాజిక వేత్తలు అన్నారు.

# ఖైరతాబాద్ గణేషున్ని దర్శించుకున్న ముజీబ్



ప్రజావినికిడి, (నాంపల్లి): తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) ఖైరతాబాద్ గణేషున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ దేశంలో ప్రజలు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయారని వారందరికీ ఉపశమనం కలిగించాలని విగ్నేశ్వరునికి వేడుకున్నానని తెలిపారు. అంతెకాకుండా రాష్ట్ర ప్రజలు,ఉద్యోగులు సుభిక్షంగా ఉండాలన్నారు. రాష్ట్ర ఉద్యోగులు ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సవ్యంగా చేరేలా కృషి చేయాలన్నారు. డాక్టర్ ముజీబ్ తో పాటు కేంద్ర సంఘం ప్రచార కార్యదర్శి శైలజ, క్రీడా కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్,హైదరాబాద్ జిల్లా సహా అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి వైదిక్ శస్త్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గం డాక్టర్ ముజీబ్ ను శాలువాతో సన్మానించారు.

# విప్లవ మేధావి కమ్యూనిస్టు యోధుడు సీతారాం

## ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి దేశానికి తీరని లోటు..

### - సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజా ఉద్యమాలకు, వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని, అన్నారు. ఎమర్జెన్సీ టైంలో ఇందిరాగాంధీని వైస్ ఛాన్సర్గా ఉండొద్దని విద్యార్థినేతగా ప్రశ్నించిన యోధుడని ఎస్ఎఫ్ఐ,సిపిఎం జాతీయ రాజకీయాల్లో దేశ సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటుకు బీజం వేసిన నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. దేశ ప్రజలను సంఘటితం చేస్తూ ఉపాధి హామీ చట్టం తెచ్చి కార్మిక వర్గాలల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని అన్నారు. సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు ప్రధానంగా సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఈ దేవదానం ఆర్ స్వాతి కె.శ్రీనివాస్.టీవీఎస్ రమణ జి.వెంకన్న సైదులు,మైసయ్య మల్లారెడ్డి,శ్రీశైలం బాషా,కరుణాకర్ యాదవ రెడ్డి,పార్టీ సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం...



ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మేడ్చల్ పరిధిలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ఎస్ మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి అలాగే బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ కాలనీ లో 75వ వనమహోత్సవం..

### పాల్గొన్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..




ప్రజావినికిడి,(నాగోల్): శుక్రవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీ లో 75వ వనమహోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో మొక్కను నాటిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నేను అమ్మ పేరిట ఒక మొక్క నాటాను, మీరు కూడా మీ అమ్మ కి గుర్తుగా ఒక మొక్కను నాటండి అని అన్నారు.ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఎ ఈ మేధ, సూపర్వైజర్ మానస కాలనీ వాసులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దానాలన్నింటిలో అన్నదానం గొప్పది..

### మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్..

### అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల అధ్యక్షులు జంగా నర్సింహా..

ప్రజావినికిడి,(నందిగామ): అన్నదానం మహా గొప్పదానమని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు.నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డి గూడ గ్రామంలో ఎంపిటిసి కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం వద్ద అన్న ప్రసాదం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,నేరేడు రవీందర్, ఈదులపల్లి మాజీ సర్పంచ్ స్వామి,గబ్రూ చౌహాన్,ఎస్టీ సెల్ శ్రీనివాస్,రంగాపూర్ రవీందర్ గౌడ్, శ్రీశైలం గౌడ్,పవన్,ఆనంద్ సప్పిడి మహేష్,తదితరులు పాల్గొన్నారు..





## మిస్సింగ్ కేసుగా నమోదు.. చెరువులో శవమై తేలాడు..

### ఆస్తి కోసం స్వంత అన్నను చెరువులో తోసి చంపి వేసిన తమ్ముడు..

### చాకచక్యంగా కేసును చేదించిన పోలీసులు.. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు.




ప్రజావినికిడి,(షాద్ నగర్): మిస్సింగ్ కేసుగా నమోదైన వ్యక్తి దూసకల్ చెరువులో శవమై తెలాడు.షాద్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 7.9.2014 రోజున తన అల్లుడైన కేశమోని కృష్ణయ్య కనిపించడం లేదంటూ మృతుని అన్న కేషమోని చంద్రయ్య తనకు ఫోన్ ద్వారా తెలిపాడని తను వచ్చి చుట్టుపక్కల వెతికి విచారించగా తన అల్లుని ఆచూకీ తెలువలేదని తన అల్లుడు కనిపించకపోవడం వెనుక అతని అన్నదమ్ములపై అనుమానం వ్యక్తం చేస్తూ మహేశ్వరం మండలం లోని కల్వకోలు గ్రామానికి చెందిన బాలమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది.అనంతరం పోలీసులు విచారణ ప్రారంభించగా ఇదే నెల 11వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మృతుడు దుస్కల్ చెరువులో శవమై పైకి తేలి కనిపించాడు. ఫిర్యాదుదారు పేర్కొన్నట్టు మృతుని అన్నదమ్ములపై అనుమానం ఉండడంతో పోలీసులు మృతుని అన్న అయిన కేశమును చంద్రయ్యా ను తమదైన శైలిలో విచారించగా నిందితుడు అసలు విషయం బయట పెట్టినట్టు తెలిపారు. నిందితుడు తెలిపిన ప్రకారం తన తమ్ముని భార్య అయిన కళమ్మ కళావతి అనారోగ్యంతో చనిపోయిందని, ఆమెకు పిల్లలు లేనందువల్ల ఒంటరివాడైన తన తమ్ముని ఆస్తిని కాజేద్దామని ఉద్దేశంతో నమ్మకంగా పనులు చేసుకుంటూ ఉంటూ ఇదే నెల ఏడవ తేదీ నాడు వైన్ షాప్ కి వెళ్లి ఓసిబ్రాండ్ మద్యాన్ని కొనుక్కొని తన తమ్మునికి ఫుల్లుగా తాగించి అతని బండిపై ఎక్కించుకొని వెళ్లి దూసకల్ చెరువులోకి త్రోసి చంపి వేసి మళ్లీ ఏం తెలియని వాని లాగా తన తమ్ముడు మిస్ అయ్యాడని అందరిని నమ్మించే ప్రయత్నం చేశానని పోలీసులకు తెలిపాడు.అలాగే నిందితుడు తన తమ్ముని ఇంటిలో నుండి ఒక బంగారు నెక్లెస్ అందాజ 3 తులాల బరువు కలదు రెండు పట్టాదారు పాస్ బుక్ లు ఒకటి మృతుడి పేరు మీద ఉండి,1 ఎకరం 27 గుంటల భూమి,ఇంకా మృతుడి భార్య పేరుమీద అనగా కలమ్మ ఏ కళావతి పేరు మీద 2 ఎకరాల 35 గుంటల భూమి, మూడు యేమి రాయని ప్రామిసరి నోట్లు,ఒక ఇల్లు కొనుగోలు బాండ్ పేపర్ (కలమ్మ ఏ కళావతి పై) మరియు నగదు డబ్బులు 31,500/- రూ నోట్లు కలవు.అలాగే ఇంకా మూడు ఏపీజీవీబీ బ్యాంక్ ఖాతా బుక్ లును మృతుడి ఇంట్లో నుండి దొంగిలించినాను అని చెప్పగా,వెంటనే నిందితుని అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరచిరిమాండ్ కు తరలించినారు. విచారణలో భాగంగా తన తమ్ముడు ఇంటి నుండి దొంగిలించిన వస్తువులతో పాటు ఒక ఫ్యాషన్ ప్రో బైక్ ను పోలీసులు స్వాధీనపరచుకున్నారు.ఇట్టి కేసు చెదనలో చాకచక్యంగా వ్యవహరించిన షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్,జే.

సుశీల,సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ సిబ్బంది మహేశ్,రామకృష్ణ,రఫీ అలాగే జ్యోత్స్నలను అభినందించడం జరుగుతుందని వారికి తగిన రివార్డ్ లను పై అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని విచారణ అధికారి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హౌస్ అరెస్ట్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను కేశంపేట పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య చిలరేగిన వివాదం నేపథ్యంలో నేడు గాంధీ ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ స్వగ్రామమైన కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామములో పోలీసులు ఆయనను గృహ నిర్బంధం చేశారు.

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హౌజ్ అరెస్ట్..

ప్రజావినికిడి,(నందిగామ): మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని శాంతి భద్రతల చర్యల నేపథ్యంలో ముందస్తు అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.



## సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ 34వ స్టోరు(మేడ్చల్)

## సినీ నటుడు విశ్వక్ సేన్ చే ఘనంగా ప్రారంభోత్సవం..






ప్రజావినికిడి,(మేడ్చల్): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఒలా రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్ టెక్సిటైల్స్ జ్యూయలర్స్ (ప్రైవేట్ లిమిటెన్, సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ను బస్టాండ్ ఎదురుగా, సెప్టెంబర్13వ తేదీన ఉదయం:10:36 గం.కు సినీహీరో విశ్వక్ సేన్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.

సి.ఎం.ఆర్.ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ,తమ సంస్థను గత దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ అలాగే తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ, మాయొక్క 24వ పోరూమును.మేకల్లో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్ లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి జనుధూరి.కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్ లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్.ప్రత్యేకత అన్నారు.తమ సొంత మగ్గాలపై వేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వడూ ఇవ్వని ధరలకు సి ఎం.ఆర్. అందిస్తుండన్నారు.సి.ఎం.ఆర్.మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ,తన 34వ షోరూమును మేర్చల్ -ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు.సి. ఎం.ఆర్.అంటే వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ వచ్చే విదంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరకీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేటల్లో వెరైటీలు లభిస్తాయన్నారు.సినీ హీరో విశ్వక్ సేన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు సి.ఎం.ఆర్. 4 దశాబ్దాలుగా వస్త్ర వ్యాపార రంగంలో వ్వానికి డిజైన్కు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగురాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. అంతేకాకుండా తానే స్వయంగా అన్ని సెక్షన్లు తిరిగి అన్నిరకాల వస్త్రాలను పరిశీలించారు తరకు అన్ని రకాల కలెక్షన్స్ చాలా బాగా సచ్చాయన్నారు. అదేవిధంగా తాను షాపింగ్ చేయటం జరిగినది,విశ్వక్ సేన్ చూసేందుకు అభిమాన భారీగా తరలివచ్చారు. తాను షాపింగ్ చేసిన వస్త్రాలను తన అభిమానులకు గిఫ్ట్ గా ఇచ్చి అభిమానులలో మరింత ఉత్సాహాన్ని నింపారు.సిఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని అన్నారు. ఇక్కడ ధరలు అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు. అభిమానలతో సెల్పీలు తీసుకుని ఫ్యాన్స్లో ఉత్సాహాన్ని నింపారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ఫ్రైడే డ్రైడే అవగాహన కార్యక్రమం..




ప్రజా వినికిడి, (హైదరాబాద్):ఖైరతాబాద్ సర్కిల్-17 అమీర్ పేట డివిజన్ పరిధిలో ఈ డబ్ల్యూ ఎస్ లో ప్రతి డోర్ టు డోర్ ఏంటమాలజీ మరియు ఆశా వర్కర్స్ లతో డెంగ్యూ వ్యాధి పట్ల ఫ్రైడే డ్రైడే కార్యక్రమం,సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ అలీ,సూపర్ వైజార్ ప్రభాకర్ కాలాని వసలు , వర్కర్స్,ఆశా వర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు,వర్ష కాలంలో డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,కాలాని ప్రజలకు సూచించారు.

## ఘనంగా హెచ్ -1 యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు సాయి రెడ్డి జన్మదిన వేడుకలు...

### కోఠి యూనియన్ కార్యాలయంలో సంబరాలు...

### జీవితం ఉన్నంతవరకు పోరాటం చేస్తా సాయి రెడ్డి...



ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 13,తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ -1 యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కోఠి లోని యూనియన్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సాయిరెడ్డి కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాయి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందినప్పటికీ తాను జీవిత ఉన్నంతవరకు వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు నాయకులు ఆఫ్తాబ్, రాజశేఖర్,మత్స్యగిరి, అక్బర్, సత్యనారాయణ,రేణు కుమార్,మల్లయ్య రామచంద్రం, యాదమ్మ,వెంకటరెడ్డి నగర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

## రవీంద్ర భారతి లో పొన్నం సత్తయ్య గౌడ్ సంస్మరణసభ...

**హాజరైన హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్..**

**పాల్గొన్న కాంగ్రెస్ నేత కాటూరి రమేష్...**



ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 13,రవీంద్ర భారతి లో మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ సంస్కరణ సభ లో పాల్గొని నివాళు లర్పించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి రమేష్,బోదాస్ నాగార్జున గుంజ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**శంకర్ విలాస్ చౌరస్తాలో ఫిలింనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...**

## వినాయకునికి ఘనంగా పూజలు.. అన్నదాన కార్యక్రమం..

**: హాజరైన ఎమ్మెల్యే దానం నాగేందర్.. మామిడి నర్సింగ్ రావు...**





ప్రజావినికిడి, (ఫిలింనగర్): సెప్టెంబర్ 13,ఫిల్మ్ నగర్ లోని శంకర్ విలాస్ చౌరస్తాలో ఫిలింనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి ఘనంగా పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొని అన్నదాన కార్యక్రమం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగరావు, యువజన సంఘాల నేతలు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సతీమణి అనురాధ..

ప్రజావినికిడి,(నందిగామ): రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం వీర్లపల్లిలో సన్ సిటీ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథుడు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసినఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ అన్న సతీమణి అనురాధ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నరేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహులు డిప్యూటీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి రెండో వార్డ్ నెంబర్ రాఘవేందర్ గౌడ్ నాలుగో వార్డ్ నెంబర్ శ్రీశైలం మూడో వార్డ్ నెంబర్ మల్లేష్ చిందం రాజు దాసు కృష్ణ గౌడ్ తింగపురం రవీందర్ రఘువీర్ రెడ్డి చిందం నరేష్ ప్రశాంత్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు.






**నేడు తుంకుంటలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో**

## జేఏసీ నేత లచ్చిరెడ్డికి ఘన సన్మానం..

**హాజరుకానున్న ఉద్యోగ సంఘాల నేతలు..**


**భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన...**



ప్రజావినికిడి, (హైదరాబాద్): సెప్టెంబర్ 13,తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నటువంటి ప్రతి ఉద్యోగి యొక్క కలలు నెరవేర్చడానికి అహర్నిశలు పరితపించే దార్శనికుడు వి.లచ్చి రెడ్డితెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా రెవెన్యూ శాఖ ఉద్యోగులు - టెక్నికల్ మేనేజర్లు మరియు టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. జేఏసీ నేతలు అందరూ విచ్చేచి ఈ సభను విజయవంతం చేయగలరని రెవెన్యూ శాఖ ఉద్యోగులు, టెక్నికల్ మేనేజర్లు (టీఎంసీ), టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు (టిసిసిఓ ఎస్) సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఇదిలా ఉండగా రేపు జరగనున్న జేఏసీ నేత లచ్చిరెడ్డి సన్మాన కార్యక్రమాన్ని ఉద్యోగ సంఘాల నేతలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఈ సమావేశంలో జేఏసీ భవిష్య కార్యక్రమాన్ని నిర్ణయించనున్నామని జేఏసీ నేత డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖైరతాబాద్ గణేషున్ని దర్శించుకున్న

**భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు పద్మా రెడ్డి..**



ప్రజావినికిడి,(ఖైరతాబాద్): శుక్రవారం రోజుభారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు పద్మా రెడ్డి.. ఖైరతాబాద్ గణేషున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ,దేశంలో ప్రజలు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయారని వారందరికీ ఉపశమనం కలిగించాలని విగ్నేశ్వరునికి వేడుకున్నానని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరునికి మొక్కుకున్నాను అని ఆమె అన్నారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గం పద్మా రెడ్డికి శాలువాతో సన్మానించి సత్కరించారు.





## అంబర్పేట్ డివిజన్ లో భాజాపా సభ్యత్వ నమోదు కార్యక్రమం..

**హాజరైన మాజీ మంత్రి కృష్ణ యాదవ్.. గౌతమ్ రావు..ఏడెల్లి అజయ్ కృష్ణగౌడ్...**



ప్రజావినికిడి,(అంబర్పేట్):సెప్టెంబర్ 13, భారతీయ జనతా పార్టీ బాగ్ అంబర్పేట్ డివిజన్ లో సాధారణ సభ్యత్వ నమోదు- 2024 కార్యక్రమాన్ని రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ ప్రారంభించారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు,బిజెపి సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.కృష్ణ గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్
విచ్చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమములో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారితో పాటు డివిజన్లో ఉన్న రాష్ట్ర నగర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కు నివాళులు...



ప్రజావినికిడి, (అంబర్పేట్): సెప్టెంబర్ 13, సిపిఎం సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి అకాల మరణాన్ని కి సిపిఎం పార్టీకి తీరని లోటని అంబర్పేట నియోజకవర్గ కమిటీ నివాళులర్పించింది. వారి సేవలు సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదం చేశారు వారు రాజ్యసభ సభ్యులుగా ఉన్నప్పుడు దేశ రాజకీయాలతో పాటు దేశంలో ఉన్న అనేక సమస్యలు లేవనెత్తుతూ ప్రజల మన్ననలు పొందిన నేత అని ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత అని వారు కొనియాడారు. వారి మరణం యావత్ భారతదేశానికి కమ్యూనిస్టు పార్టీకి సీపీఎం పార్టీ కి తీరనిలోటని వారి లోటును పూడ్చ లేనిదని వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా కమ్యూనిస్టు పార్టీ సిపిఎం భవిష్యత్తులో పనిచేస్తుందని వారికి ఇవే నిజమైన నివాళులు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అంబర్పేట జోన్ కన్వీనర్ మహేందర్ కమిటీ సభ్యులు జి.రాములు, సుబ్బారావు,షబానా, వరలక్ష్మి, యేసు, దాసు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

**హీరోయిన్ "సమంత" స్వామి జగ్గీ వాసుదేవ్ జీ సమక్షంలో,**

## క్రైస్తవమతాన్ని వీడి హిందూమత స్వీకరణ...

ప్రజావినికిడి,(హైదరాబాద్):
కోట్ల రూపాయలున్నా కార్పొరేట్ ఆసుపత్రులు ఉన్నా సమంత ఆరోగ్య సమస్య లక్ష "ఓంకార" మంత్ర జపంతో నయం చేసి ఉపశమనం పొందేలా మార్గదర్శనం చేసిన స్వామి జగ్గీ వాసుదేవ్ జి కి ఓమ్ నమః శివాయ సమంత జగ్గీవాసుదేవ్ వద్ద క్రిస్టియానిటీ వదిలి హిందూ ధర్మం శ్వీకరించింది,తాను పుట్టింది క్రిస్టియానిటీలో కానీ తానూ పోయేది హిందూధర్మం లో అని తానూ చెప్పడం గమనార్హం,ఎందుకు వదిలారు అని ప్రశ్నిస్తే ధర్మానుసారం ఎన్నో "ప్రశ్నలకు" సమాధానం హిందూ ధర్మంలో దొరికాయని ఆవిడ తెలపడం విశేషం..





# నాని- పవన్ రికార్డు..

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని రీసెంట్ గా సరిపోదా శనివారం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఆగస్టు 29వ తేదీన విడుదలైంది. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. కోలీవుడ్ నటుడు ఎస్ జే సూర్య విలన్ గా కనిపించారు. స్టార్ ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య నిర్మాణంలో రూపొందిన ఆ సినిమా.. కంప్లీట్ యాక్షన్ ఎలిమెంట్స్ తో సందడి చేసింది. అయితే రిలీజ్ కు ముందు మేకర్స్ విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ మూవీపై మంచి బజ్ క్రియేట్ చేసింది. టీజర్, ట్రైలర్.. అంచనాలు పెంచాయి. దీంతో తొలి రోజు సాలిడ్ ఓపెనింగ్స్ సాధించింది. మధ్యలో కాస్త వర్షాలు ఇబ్బంది పెట్టినప్పటికీ.. రెండో వీకెండ్ ను కూడా బాగా క్యాష్ చేసుకుంది. నాని కెరీర్ లో హిట్ గా నిలిచిన సరిపోదా శనివారం.. తెలుగు రాష్ట్రాల్లో రీసెంట్ గా బ్రేక్ ఈవెన్ టార్గెట్ పూర్తి చేసుకుంది.ప్రస్తుతం సక్సెస్ ఫుల్ గా రన్ అవుతూ లాభాలను అందిస్తోంది. అయితే యూఎస్ మార్కెట్ లో ఎప్పుడో టార్గెట్ కొట్టేసి భారీ లాభాలు సంపాదిస్తోంది సరిపోదా శనివారం మూవీ. నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద ఎక్కువ సార్లు మిలియన్ డాలర్ల మార్క్ క్రాస్ చేసిన మహేష్ బాబు రికార్డును రీసెంట్ గా నాని బద్దలు కొట్టారు. తాజాగా మరో అరుదైన ఘనత సాధించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రికార్డును కూడా బ్రేక్ చేశారు. ఇప్పటి వరకు నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద సరిపోదా శనివారం మూవీ 2.45 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసింది. అలా నార్త్ అమెరికాలో పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ లైఫ్ టైమ్ కలెక్షన్లను సరిపోదా శనివారం అధిగమించింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మరోసారి ఓవర్సీస్ లో నాని తన సత్తా చాటుకున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దటీజ్ నాని అని అంటున్నారు. ఇక నాని కెరీర్ విషయానికొస్తే, గత ఏడాది దసరా, హాయ్ నాన్న సినిమాలతో హిట్స్ అందుకున్న నేచురల్ స్టార్.. ఇప్పుడు సరిపోదా శనివారంతో తన ఖాతాలో వేసుకున్నారు.

# నా జీవితంలో చాలా రిలేషన్ షిప్స్ ఉన్నాయి

## : రెజీనా




ప్రవీణ్ సత్తారు రొటీన్ లవ్ స్టోరిసినిమాతో కథానాయికగా పరిచయమైన చెన్నై భామ రెజీనా కసాండ్రా.. ఆ తర్వాత టాలీవుడ్ కోలీవుడ్ లో చాలా చిత్రాల్లో నటించింది. కానీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో చాలా యాక్టివ్‌గా ఉన్న రెజీనా ఇటీవల పూర్తిగా స్లో అయ్యింది. గత ఐదు సంవత్సరాలుగా కేవలం నాలుగు తెలుగు చిత్రాలలో మాత్రమే కనిపించింది. ఎవరు, తలైవి, సాకిని డాకిని చిత్రాలతో పాటు ఆచార్యలో ఒక ప్రత్యేక పాటలో కనిపించింది. అయితే ఇప్పుడు ఉత్సవం సినిమాతో మళ్లీ తెలుగులోకి రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార ఇంటర్వ్యూలలో రెజీనా తన నిజ జీవిత సంబంధాల గురించి వెల్లడించింది. కపటత్వం అంటే ఏమిటో తెలియని అమ్మాయిగా రెజీనాకు పేరుంది. తన డేటింగుల విషయంలోను దాపరికం లేకుండా దానిని ప్రూవ్ చేసింది. రెజీనాను విలేకరులు వ్యక్తిగత జీవితం గురించి ప్రశ్నించగా.. తాను సీరియల్ డేటర్ అని వ్యాఖ్యానించింది. పలువురితో డేటింగులు చేసానని అంగీకరించింది. ప్రస్తుతానికి డేటింగ్ నుండి విరామం తీసుకున్నానని చెప్పింది. ఏం చేయాలో చెప్పడానికి ఇష్టపడని హైపర్-ఇండిపెండెంట్ మహిళగా తనను తాను అభివర్ణించుకుంది. రెజీనా తన మాజీ బాయ్‌ఫ్రెండ్‌లలో ఒకరి తల్లిదండ్రులు తన ఫిల్టర్ లెస్ మాటలకు ఆశ్చర్యపోయారని కూడా తెలిపింది. యువహీరో సందీప్ కిషన్‌తో తనకు ఉన్న స్నేహం గురించి ఈ సందర్భంగా ఓపెనైంది. మేమిద్దరం టామ్ అండ్ జెర్రీ టైప్. కేవలం మంచి స్నేహితులు మాత్రమే.. మేం ఎప్పుడూ డేటింగ్ చేయలేదు అని చెప్పింది.



# తెలుగు త్రిష వెర్సస్ తమిళ త్రిష

తెలుగు, తమిళ భాషల్లో ఒకప్పుడు నంబర్ వన్ కథానాయిక స్థానానికి గట్టి పోటీదారుగా ఉండేది త్రిష. సిమ్రన్ తర్వాత ఆ స్థాయిలో దక్షిణాదిన ఆధిపత్యం చలాయించిన హీరోయిన్ ఆమే. ఐతే కొన్నేళ్ల తర్వాత ఆమె ప్రభ తగ్గిపోయింది. కెరీర్ ముగింపు దశకు వచ్చేయడంతో పెళ్లి వైపు అడుగులు వేయాలనుకుంది. కానీ ఆ బంధం నిశ్చితార్థం వరకే పరిమితమైంది. ఆపై మళ్లీ ఆమె సినిమాల్లో బిజీ అయింది.



ఆశ్చర్యకరంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో మళ్లీ ఆమె మంచి స్థాయిని అందుకుంది. తమిళం, తెలుగులో పెద్ద పెద్ద సినిమాల్లో నటిస్తూ బిజీ యాక్ట్రెస్ అయిపోయింది. గత ఏడాది విజయ్ మూవీ 'లియో'లో ఆమెనే కథానాయికగా నటించింది. ఇప్పుడు కమల్ హాసన్ మూవీ 'థగ్ లైఫ్'బీ అజిత్ సినిమా 'విడా ముయర్చి'తో పాటు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన 'విశ్వంభర'లో త్రిష నటిస్తుండడం విశేషం. ఇంకా పెద్ద విశేషం ఏంటంటే.. సంక్రాంతికి అటు తమిళంలో, ఇటు తెలుగులో త్రిష నటించిన భారీ చిత్రాలు విడుదల కాబోతున్నాయి. చిరు సినిమా 'విశ్వంభర' జనవరి 10కి ఎప్పుడో ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇక అజిత్ మూవీ 'విడా ముయర్చి'ని ముందు దీపావళికి అనుకున్నారు కానీ.. ఇప్పుడు ఆలోచన మారింది. షూట్ ఆలస్యం అవుతుండడంతో ఆ మూవీని సంక్రాంతికి వాయిదా వేశారు. ఆ పండక్కి సినిమా రావడం ఖాయం. తమిళంలో వేరే సినిమాలు కూడా రేసులో ఉన్న అందరి దృష్టి అజిత్ మూవీ మీదే ఉండనుంది. తెలుగులో కూడా 'విశ్వంభర'నే నంబర్ వన్ మూవీగా మారబోతోంది. ఇలాంటి రెండు భారీ చిత్రాల్లో త్రిషనే కథానాయికగా నటించడం విశేషమే. 20 ఏళ్ల కెరీర్ తర్వాత, 40 ఏళ్ల వయసులో ఇంత క్రేజీ సినిమాల్లో కథానాయికగా సంక్రాంతి లాంటి క్రేజీ సీజన్లో ప్రేక్షకులను పలకరించబోతుండడం చాలా ప్రత్యేకం.



# మళ్లీ ప్రేక్షకుల ముందుకు గుండుబాస్!

టాలీవుడ్ తరహాలోనే కోలీవుడ్ లోనూ రీ-రిలీజ్ ల ట్రెండ్ నడుస్తోన్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోల ఓల్డ్ హిట్ చిత్రాల్ని రీ-రిలీజ్ చేసి కోట్ల ఆదాయం చూస్తున్నారు. అభిమానుల కోసం ప్రత్యేకంగా 4కె పార్మెట్ లో చిత్రాల్ని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కొన్ని సినిమాలు రీ-రిలీజ్ లోనే మంచి వసూళు సాధించాయి. ఈ నేపథ్యంలో తాజాగా శివాజీది బాస్మరోసారి రీ-రిలీజ్ కి ముస్తాబుతుంది. కేసు నమోదు సెప్టెంబర్ 20న ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ చిత్రం పరిమిత థియేటర్లోనే విడుదల వుతుంది. టికెట్ ధర కూడా చవకగానే ఉంది. 99 రూపాయలకే టికెట్ అందిస్తున్నారు. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రం రీ-రిలీజ్ అవుతుందంటూ నాలుగు వారాలుగా ప్రచారంలో ఉంది. ఈ నేపత్యంలో సెప్టెంబర్ 20న పక్కాగా రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారుట. అయితే ఇది ప్రేక్షకుల ముందుకు రావడం మూడవసారి. 2007లో తొలిసారి ఈ చిత్రం రిలీజ్ అయింది. అప్పట్లో వరల్డ్ వైడ్ గా బ్లాక్ బస్టర్ అయింది. తెలుగులో కాస్త వీక్ గా అనిపించినా ఇండియాలో చాలా చోట్ల పెద్ద సక్సెస్ అయింది. విదేశాల్లో అయితే బంపర్ హిట్ అయింది. భారీ వసూళ్లతో రికార్డులే నమోదు చేసింది. ఆ తర్వాత రజనీకాంత్ పుట్టిన రోజు సందర్భంగా 2017 రీ-రిలీజ్ చేసారు. అప్పటి థియేట్రికల్ టెక్నాలజీ అప్ డేషన్ బేస్ చేసుకుని రిలీజ్ చేసారు. ఇప్పుడు మాత్రం 4కె ఫార్మెట్ లో రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకి మంచి ఆదరణ దక్కుతుందని అంచనాలున్నాయి. అసలే సూపర్ స్టార్ పుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే.

# ఎట్టకేలకు ల్యాండ్ అయిన సూపర్ స్టార్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు గత కొన్ని వారాలుగా అమెరికాలో ఉంటున్నాడు. కుటుంబ సభ్యులతో హాలీడేస్ ను ఎంజాయ్ చేయడంతో పాటు, తనయుడు గౌతమ్ కృష్ణ కు ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో అడ్మిషన్ కోసం కూడా మహేష్ బాబు ఇన్ని రోజులుగా అమెరికాలో ఉంటున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ఎట్టకేలకు యూఎస్ నుంచి మహేష్ బాబు రావడంతో మీడియా దృష్టిని ఆకర్షించారు. ఎయిర్ పోర్ట్ లో సితారతో కలిసి మహేష్ బాబు కనిపించి అందరి దృష్టిని ఆకర్షించాడు. గతంలో ఎప్పుడూ లేనంత గడ్డంతో మహేష్ బాబు తాజా ఫోటోల్లో కనిపిస్తున్నాడు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆ మధ్య ఒక సినిమా కోసం మహేష్ బాబు కాస్త గడ్డం పెంచితేనే అంతా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పుడు రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు కొన్ని నెలలుగా గడ్డం పెంచుతున్నాడు. బాబోయ్ మహేష్ బాబు మరీ ఇంత పెద్ద గడ్డంలో చూడాలా అంటూ ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం మహేష్ బాబును ఇన్నాళ్లకు మ్యాన్లీ లుక్ లో చూపించబోతున్న రాజమౌళికి కృతజ్ఞతలు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఎయిర్ పోర్ట్ లో కనిపించిన మహేష్ బాబు గుబురు గడ్డంతో పాటు, పొడవైన జుట్టు తో కనిపించాడు. కొత్త లుక్ కి ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో మహేష్ బాబు ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. సితార కూడా పెద్ద పాప అయింది అంటూ ఈ ఫోటోలను చూసి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఫిల్మ్ స్కూల్ లో మహేష్ బాబు తన కుమారుడు గౌతమ్ కృష్ణ ను జాయిన్ చేసిన నేపథ్యంలో ముందు ముందు సితార ను కూడా యాక్టింగ్ స్కూల్ కి పంపిస్తే బాగుంటుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సితార కెమెరా ముందుకు వచ్చింది. కనుక ముందు ముందు సినిమాల్లో హీరోయిన్ గా సితార నటించాలనే అభిప్రాయం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. మరి మహేష్ అభిప్రాయం ఏంటనేది తెలియాల్సి ఉంది. మహేష్ బాబు ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతి సందర్భంగా 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటించగా, మీనాక్షి చౌదరి కీలక పాత్రలో నటించింది. ఆ సినిమా పై ఉన్న అంచనాలను అందుకోలేకపోయింది. ప్రస్తుతం ఇప్పుడు అందరి దృష్టి రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు చేయబోతున్న సినిమా పై ఉంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాల తర్వాత హాలీవుడ్ స్థాయిలో తన సినిమాలకు గుర్తింపు తెచ్చి పెట్టిన రాజమౌళి ఇప్పుడు హాలీవుడ్ స్థాయి సినిమాను మహేష్ బాబుతో తీయబోతున్నాడట. మరి ఆ సినిమా ఎలా ఉంటుంది? ఎప్పుడు ఉంటుంది? అనే విషయాలు తెలియాల్సి ఉంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613